RNI No :TELTEL2022/83073

# వేద న్యూస్

వరంగల్
సంపుటి : 3, సంచిక : 279

శుక్రవారం
అక్టోబర్ 10, 2025

పేజీలు : 4
వెల : రూ.3-00

దినపత్రిక



## సుప్రీంకు వెళ్లే యోచనలో రేవంత్ సర్కారు

3లో..

# అమెరికా ఆంక్షలపై సీఎం ఆందోళన

- అగ్రరాజ్యంతో సంబంధాలు పెంపొందించేలా నిర్ణయాలు ఉండాలి
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్ష
- అమెరికా ప్రతినిధులతో చీఫ్ మినిస్టర్ మీటింగ్

**వేద న్యూస్, హైదరాబాద్ ప్రతినిధి:**

అమెరికా నిర్ణయాలు, అనుసరించే విధానాలన్నీ సానుకూల దృక్పథంతో అమెరికా -భారత్ మధ్య సంబంధాలను మరింత పెంపొందించేలా ఉండాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. ఇటీవల అమెరికా పెంచిన సుంకాలు, హెచ్-1 బీ వీసాలపై విధించిన కఠిన నిబంధనలపై ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి నిర్ణయాలు ఆర్థిక వ్యవస్థను ప్రభావితం చేస్తుండటమే కాక అస్థిరత, అపార్థానికి దారి తీస్తాయని చెప్పారు. రెండు దేశాల మధ్య ఆర్థిక వృద్ధికి దోహదపడే విధానాలు అనుసరిస్తే ప్రపంచానికి ఆదర్శంగా ఉంటాయని పేర్కొన్నారు. తెలంగాణకు వచ్చిన అమెరికా ప్రతినిధుల బృందంతో ముఖ్యమంత్రి తన అభిప్రాయాలను పంచుకున్నారు.


**- రాష్ట్రంలో ఉత్తమ విధానాలు: రేవంత్**

హడ్సన్ ఇనిస్టిట్యూట్ కు చెందిన ప్రతినిధులు, వివిధ రంగాల మేధావులు, బిజినెస్ లీడర్లు, దాతలతో కూడిన అమెరికన్ ప్రతినిధి బృందం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రితో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, సీఎం సలహాదారు వేం నరేంద్ర రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు , ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



ఇండియా ఫౌండేషన్ సారధ్యంలో ఈ అమెరికన్ ప్రతినిధి బృందం భారత్‌లోని పలు రాష్ట్రాల్లో పర్యటిస్తోంది. భారత్ -అమెరికా మధ్య ద్వైపాక్షిక సంబంధాలు, వ్యాపార, వాణిజ్య వ్యవహారాలు, విధానాలపై అభిప్రాయాలు స్వీకరిస్తోంది. సమావేశంలో ముఖ్యమంత్రి తెలంగాణ రైజింగ్ భవిష్యత్తు ప్రణాళికలను వివరించారు. పాలకులు మారినా విధానాలను మార్చవలసిన అవసరం లేదని, రాష్ట్ర అభివృద్ధి విషయంలో ఉత్తమమైన విధానాలను ప్రభుత్వం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. హైదరాబాద్ ఇప్పటికే ఐటీ, ఫార్మా రంగాల పెట్టుబడుల గమ్యస్థానంగా, ప్రపంచ నగరంగా ఆకర్షణగా మారిందని, దేశీయ-విదేశీ దిగ్గజ కంపెనీలు ఇక్కడ పెట్టుబడులు పెట్టేందుకు వస్తున్నాయని చెప్పారు. హైదరాబాద్ ఇప్పుడు న్యూయార్క్, టోక్యో, దక్షిణ కొరియాతో పోటీ పడుతోంది, మౌలిక సదుపాయాలు మరియు తయారీ సామర్థ్యాలను

మిగతా 3వ పేజీలో..





## రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

- కలెక్టర్ ఎం. హరిత

**వేద న్యూస్,బోయినిపల్లి:**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ ఎం. హరిత ఆదేశించారు. బోయినిపల్లిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్, గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలోని విభాగాలు, వార్డులను పరిశీలించి, సిబ్బంది హాజరు వివరాలు, రిజిస్టర్, ఫార్మసీ తదితర అంశాలపై ఆరా తీశారు. ప్రతి రోజూ ఆసుపత్రికి వైద్యం కోసం ఎందరు వస్తున్నారో ఆరా తీశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ. ఆసుపత్రికి వచ్చే రోగులకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ప్రభుత్వ దవాఖానల్లో అందించే సేవలపై అవగాహన కల్పించాలని, ప్రసవాలు జరిగేలా చూడాలని ఆదేశించారు.

## జీవో 9పై హైకోర్టు జోక్యం

- ఎన్నికలకు తాత్కాలిక బ్రేక్
- 42 శాతం బీసీ రిజర్వేషన్‌పై న్యాయపోరాటం మొదలైంది
- ఆరు వారాలకు విచారణ వాయిదా

**వేద న్యూస్ డెస్క్:**



తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైన వేళ, బీసీ రిజర్వేషన్ల అంశం మరోసారి ప్రధాన చర్చగా మారింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 9పై హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన వెంటనే కోర్టు జోక్యం చేసుకోవడం రాజకీయ వర్గాల్లో కొత్త చర్చలకు దారి తీసింది. రెండు రోజుల పాటు సుదీర్ఘంగా వాదనలు విన్న ధర్మాసనం, రిజర్వేషన్ల అంశంపై తాత్కాలికంగా ఎన్నికల ప్రక్రియను నిలిపివేయాలని నిర్ణయించింది. ఈ వ్యవహారంపై ప్రభుత్వం నాలుగు

మిగతా 3వ పేజీలో..

## బస్ ఛార్జీలు తగ్గించాలి

- బీఆర్ఎస్ 'చలో బస్ భవన్' కార్యక్రమంతో ఆందోళన జోరు


**వేద న్యూస్ డెస్క్:**



కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల అడ్డగోలుగా పెంచిన ఆర్టీసీ బస్సు ఛార్జీలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలకు పిలుపునిచ్చింది. ఈ మేరకు పార్టీ ఆధ్వర్యంలో 'చలో బస్ భవన్' పేరుతో నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమానికి కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. మెహదీపట్నం నుండి బస్ భవన్ వరకు బస్సు ప్రయాణం రూపంలో ఆందోళన చేపట్టారు. ప్రజలపై భారం మోపే విధంగా ప్రభుత్వం నిర్ణయించిన చార్జీలు సామాన్యుడు భరించలేనివని, పేద ప్రజలకు బస్సు ప్రయాణం కూడా భారంగా మారిందని బీఆర్ఎస్ నేతలు మండిపడ్డారు. ఈ ఆందోళనలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ, "ప్రజా సౌకర్యాల కోసం నడిచే ఆర్టీసీని లాభాపేక్షతో నడపడం ప్రజాప్రతినిధులకు సరికాదు" అని తీవ్రస్థాయిలో విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన నాటి నుండి విద్యుత్, ఇంధనం, బస్సు చార్జీలు ఇలా ఒక్కో రంగంలో ఒక్కొక్కటి పెంచుతూ ప్రజల జీవనాన్ని కష్టాల్లోకి నెట్టేసిందని ఆరోపించారు. మెహదీపట్నం డిపో వద్ద పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ కార్యకర్తలు గులాబీ

మిగతా 3వ పేజీలో..

## ప్రైవేట్ హాస్పిటల్స్ ఆకస్మిక తనిఖీ



**వేద న్యూస్,మెట్ పల్లి :**

మెట్ పల్లి పట్టణ కేంద్రంలో జిల్లా మాతా శిశు సంరక్షణ అధికారి డాక్టర్ ఎం జైపాల్ రెడ్డి మెట్పల్లి పట్టణంలోని పలు ప్రైవేట్ ఆసుపత్రులను, స్కానింగ్ సెంటర్లను ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా డా, ఎం జైపాల్ రెడ్డి మాట్లాడుతూ స్కానింగ్ సెంటర్లు ప్రైవేట్ హాస్పిటల్స్ కచ్చితంగా నిబంధనలు పాటించాలని నిబంధనలు అధిక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. నిబంధనలకు విరుద్ధంగా సీనియర్ రెసిడెన్స్ డాక్టరు తో విధులు నిర్వహిస్తున్న స్కానింగ్ సెంటరు ని హెచ్చరిక నోటీసు జారీ చేస్తూ క్లోజ్ చేయించడం జరిగిందని తెలిపారు. స్కానింగ్ సెంటర్లలో రిజిస్ట్రేషన్ సమయంలో సమర్పించిన డాక్టర్స్ మాత్రమే విధులు నిర్వహించవలెనని వేరే వారితో నిర్వహించేటట్లయితే ముందస్తు పర్మిషన్ తీసుకోవాలని తెలిపారు. ఎవరైనా లింగ నిర్ధారణ చేసినట్లయితే జరిమానా విధించడం తో పాటు జైలు శిక్ష కూడా పడుతుందని తెలిపారు. ప్రతినెల ఫారం ఎఫ్ లు వారికి కేటాయించిన పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సమర్పించవలనని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విద్యా బోధకులు కటకం భూమేశ్వర్ తరాల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు రక్షణగా..నారీ శక్తి

**వేద న్యూస్, చొప్పదండి :**

నారీ శక్తి లో భాగంగా మహిళల భద్రత కోసం మహిళా బ్లూ కోల్ట్స్ స్పెషల్ పోలీస్ సిబ్బందిని కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం ఉత్తర్వుల మేరకు ఏర్పాటు చేసినట్లు ఎస్ఐ నరేష్ రెడ్డి తెలపడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ నరేష్ రెడ్డి మాట్లాడుతూ మహిళల పట్ల ఆకతాయిలను అరికట్టేందుకు ఈ టీం పని చేస్తున్నట్లు తెలుపడం జరిగింది ఏదైనా సమస్యలు ఎదురైతే వెంటనే 100 సమాచారం అందించాలన్నారు. ప్రతిరోజు మండల వ్యాప్తంగా బ్లూ కోల్ట్స్ సిబ్బంది ప్రత్యేకంగా పెట్రోలింగ్ నిర్వహిస్తామన్నారు. మండల ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.





# బీసీల మనోభావాలతో కాంగ్రెస్ ఆడుకుంటుంది

## – జి. వెంకటేష్ ఆరోపణ



**వేద న్యూస్, వరంగల్ టౌన్:**

బీసీ రిజర్వేషన్ల పేరుతో బీసీల మనోభావాలతో కాంగ్రెస్ ప్రభుత్వం ఆడుకుంటుందని బీజేపీ వరంగల్ జిల్లా కార్యదర్శి జి. వెంకటేష్ ఆరోపించారు. గురువారం ఓ ప్రకటన విడుదల చేశారు. రిజర్వేషన్ల అంశంలో ప్రభుత్వం ఎటు తేలని నిర్ణయాలు తీసుకుంటుందని పేర్కొన్నారు. బీసీల పట్ల తమకు నిజంగానే ప్రేమ ఉన్నట్లు చాటుకునేందుకు తూతూ మంత్రంగా జీవో ఇచ్చి కొత్త నాటకానికి తెరతీసారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకుండా కాలయాపన చేసారు.స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకుండా కాలయాపన చేస్తూ ఇప్పుడు బీజేపీ ని దోషిగా చూపెట్టడానికి సిగ్గు లేదా అన్నారు.

# స్థానిక ఎన్నికలకు జిల్లా యంత్రాగం సిద్ధం

**వేద న్యూస్, వేములవాడ:**



రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించేందుకు యంత్రాంగం సిద్ధంగా ఉందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం. హరిత తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో వేములవాడ అర్బన్, వేములవాడ రూరల్, బోయినిపల్లి, చందుర్తి ఎంపీడీఓ కార్యాలయాల్లో, రుద్రంగి గ్రామపంచాయతీ కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణకు చేసిన ఏర్పాట్లను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడారు. రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ సెప్టెంబర్ 29 వ తేదీన షెడ్యూల్ విడుదల చేసిందని వెల్లడించారు. ఇందులో భాగంగా జిల్లాలో మొదటి విడతలో ఏడు జడ్పీటీసీలు స్థానాలు, 65 ఎంపీటీసీ స్థానాలకు నామినేషన్లు స్వీకరిస్తామని తెలిపారు. ఎంపీడీఓ కార్యాలయాల్లో నామినేషన్ల స్వీకరణకు చేసిన హెల్ప్ డెస్క్ లు, ఇతర ఏర్పాట్లను పరిశీలించామని వివరించారు. ఇప్పటికే ఎన్నికల నేపథ్యంలో ఆర్ఓ, ఏఆర్ఓలకు శిక్షణ ఇచ్చామని తెలిపారు. ఎన్నికలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేశామని, జోనల్, మండల ఆఫీసర్లు, ఎంసీసీ నోడల్ ఆఫీసర్లు, ఎఫ్ ఎస్ టీ, ఎస్ఎస్ టీ టీంలను నియమించి శిక్షణ పూర్తి చేశామని పేర్కొన్నారు. ఎఫ్ ఎస్ టీ, ఎస్ఎస్ టీ టీంలను విధులు నిర్వర్తిస్తున్నాయని తెలిపారు. అన్ని ఆర్ఓ కార్యాలయాల్లో ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల సహాయార్థం హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేయాలని, ఎన్నికకు సంబంధించిన పూర్తి సమాచారం అందుబాటులో పెట్టాలని, నామినేషన్ల స్వీకరణ ఇతర వివరాలు తెలిపే బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

గ్రామ పంచాయతీ ఎన్నికలు జిల్లాలో రెండు, మూడో విడతలో నిర్వహించనున్నట్లు వెల్లడించారు. దానికి సంబంధించిన ఏర్పాట్లు పూర్తి చేశామని పేర్కొన్నారు. పీఓ, ఏపీఓలకు ఇప్పటికే ఒక విడత శిక్షణ ఇచ్చామని, మరో విడత ఇస్తామని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో వేములవాడ ఆర్డీవో రాధాభాయ్, ఆయా మండలాల ఎంపీడీఓలు, తహసీల్దార్లు, ఎంపీఓలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ బాకీ కార్డు విడుదల

**వేద న్యూస్, ఇల్లంతకుంట:**



రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 22 నెలల్లో ప్రజలకు ఇవ్వాల్సిన ఆరు గ్యారెంటీల బాకీ కార్డును బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి తో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా జడ్పీ మాజీ ఉపాధ్యక్షుడు సిద్ధం వేణు మాట్లాడుతూ. కాంగ్రెస్ అధికారంలోకి రావాలని దురుద్దేశ్యంతో 420 హామీలిచ్చి ప్రజలను మోసం చేసింది.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయ్యాక 22 నెలల్లో ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ తుంగలో తొక్కింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రైతులకు రైతుబంధు ఎగ్గొట్టింది.రైతు భరోసా ద్వారా 4ఎకరాలు ఉన్న ఒక్కో రైతుకు 76వేలు ప్రభుత్వం బాకీ ఉంది.ప్రతి రైతుకు 2లక్షల రుణమాఫీ చేస్తామని మోసం చేసింది.రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని నిరుద్యోగులకు కాంగ్రెస్ ప్రభుత్వం శఠగోపం పెట్టింది.గతంలో కేసీఆర్ ఉన్నప్పుడు నిర్వహించిన ఉద్యోగాలకే నియామక పత్రాలు ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం చేతులు దులుపుకుంది.నిరుద్యోగ భృతి ఇస్తామని ఇవ్వకుండా ఆగం చేస్తోంది.విద్యార్థినులకు స్కూటి ఇస్తామని మోసం చేశారు.విద్యాభరోసా ద్వారా 5లక్షలు ఇస్తామని ఒక్క రూపాయి ఇవ్వలేదు

మహాలక్ష్మీ ద్వారా ప్రతి మహిలకు 2500 ఇస్తామన్నారు...రాష్ట్రంలోని ఒక్కో మహిళకు ప్రభుత్వం 55000 బాకీ ఉంది.

ఆసరా పెన్షన్ 4000లు ఇస్తామని గతంలో ఉన్న రెండు వేల పెన్షన్ ఇస్తున్నారు... వికలాంగులకు 6000వేలు ఇస్తామని గతంలో ఉన్న 4వేల పెన్షన్ ఇస్తున్నారు. కళ్యాణలక్ష్మీ ద్వారా లక్షతో పాటు తులం బంగారం హామీ నెరవేర్చలేదు.గతంలో కేసీఆర్ ఉన్నన్ని రోజులు పదేళ్ల పాటు యూరియా కొరత లేకండే...ఇప్పుడు కాంగ్రెస్ పాలనలో యూరియా కొరత ఏర్పడింది.స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ కు తగిన గుణపాఠం చెప్పాలి...కాంగ్రెస్ కు ఓటు వేయొద్దు.కాంగ్రెస్ బాకీ కార్డును ఇంటింటికి అందజేస్తాం...స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను ప్రజలు నిలదీయాలి.

ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి మాజీ మండల అధ్యక్షుడు చెరుకుపల్లి రాజిరెడ్డి, నాయకులు కేతిరెడ్డి వెంకటనర్సింహరెడ్డి,ఒగ్గు నర్సయ్య యాదవ్,కట్ట వెంకట్ రెడ్డి,ఉడుతల.వెంకన్న,కముటము రాములు,బిల్లవేని పర్శరాం, సత్యనారాయణరెడ్డి, తడ్కపెల్లి భూమయ్య,సాదుల్, ర్యాగటి రమేష్,తిరుపతి రెడ్డి,ముత్తారెడ్డి,ఆరే కొమురయ్య,తుటి.పరశురాం,పొన్నం పర్శరాం,సావనపెల్లి అనీల్,కేషవేని శ్రీనివాస్, పాశం రాజు,కళావతి,కొమ్ము కనకయ్య,ఏనుగుల బుచ్చిరెడ్డి, పట్నం శ్రీనివాస్, ఐలయ్యయాదవ్,ప్రశాంత్, మహంకాళి బాబు, దొమ్మాటి సునీల్,రాజేశం,బాలరాజు,భాస్కర్, శ్రీనివాస్,రాజారామ్, దొమ్మాటి శ్రీనివాస్, మొండయ్య,పోచమల్లు,సత్యం, గొడుగు హరి తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలు ఇజ్జత్ కా సవాల్

- స్థానిక సంస్థల ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవాలన్న బండి సంజయ్
- తనకు గ్రూపులు లేవని వెల్లడి
- రాష్ట్ర నాయకత్వమే అభ్యర్థులను వెల్లడిస్తుందన్న సంజయ్

**వేద న్యూస్ డెస్క్:**



స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న వేళ కేంద్ర మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ సొంత పార్టీ నేతలకు తీవ్ర స్థాయిలో హెచ్చరికలు జారీ చేశారు. పార్టీ అధికారికంగా ప్రకటించిన అభ్యర్థికి వ్యతిరేకంగా పనిచేయడం కన్నతల్లికి ద్రోహం చేయడంతో సమానమని, అంతకంటే నీచమైన పని మరొకటి ఉండదని సంచలన వ్యాఖ్యలు చేశారు. కరీంనగర్ పార్లమెంట్ ని యోజకవర్గంలోని బూత్ స్థాయి అధ్యక్షులు, ఇతర ముఖ్య నాయకులతో ఈరోజు ఆయన టెలికాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ, “నాకు ఎలాంటి గ్రూపులూ లేవు, బీజేపీయే నా గ్రూప్. పార్టీ నిర్ణయించిన అభ్యర్థి గెలుపు కోసమే ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలి” అని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలను బూత్ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి నాయకుడి వరకు ప్రతి ఒక్కరూ ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. నాయకులు తమ సొంత గ్రామాల్లో, మండలాల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించుకుంటేనే వారికి గౌరవం, పలుకుబడి ఉంటాయని తేల్చిచెప్పారు. అభ్యర్థుల ఎంపికపై మాట్లాడుతూ, “గెలుపు అవకాశాలే ప్రామాణికంగా సర్వే నివేదికల ఆధారంగా రాష్ట్ర నాయకత్వమే అభ్యర్థులను ప్రకటిస్తుంది. ఈ విషయంలో నా అభిప్రాయం మాత్రమే అంతిమం కాదు” అని స్పష్టం చేశారు. హైకోర్టు తీర్పు ఎలా ఉన్నప్పటికీ, ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని, టిక్కెట్లు ఆశించే వారు నామినేషన్ పత్రాలను సిద్ధం చేసుకోవాలని సూచించారు.

గ్రామాల అభివృద్ధి గురించి మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వమే నిధులు అందిస్తోందని బండి సంజయ్ అన్నారు. “దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రతి గ్రామానికి రూ.5 లక్షల నుంచి రూ.20 లక్షల వరకు నిధులిచ్చిన ఏకైక ఎంపీని నేనే. కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాలకు నయా పైసా ఇవ్వడం లేదు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా కేంద్ర నిధులను దారి మళ్లించి పల్లెలను నాశనం చేసింది” అని ఆయన ఆరోపించారు. అటువంటప్పుడు కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపిస్తే గ్రామాలకు ఏం ప్రయోజనం ఉంటుందని ప్రశ్నించారు. స్థానిక ఎన్నికల్లో బీజేపీని గెలిపిస్తే కేంద్రం నుంచి మరిన్ని నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ విషయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని, ప్రతి ఇంటికి మూడుసార్లు వెళ్లి ఓటు అభ్యర్థించాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను

# గెలిపించండి..!

## – కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి

**వేద న్యూస్, శాయంపేట:**



రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అండగా ఉండాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. మండలంలోని నేరేడుపల్లి ప్రగతి సింగారం వసంతపూర్ గంగిరేణి గూడెం సూర్య నాయక్ తండ అప్పయ్య పల్లి గ్రామాల్లో కాంగ్రెస్ గ్రామ కమిటీ సమావేశాలు నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన సమావేశాల్లో మండల అధ్యక్షుడు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని ప్రతిపక్ష టిఆర్ఎస్ నాయకుల మాయలో పడొద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు .కార్యకర్తలందరూ సమిష్టి కృషితో పని చేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పని చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బీజేపీ ఓటు చోరీ ఆపాలంటూ ఆయా గ్రామాలలో ఓటు చోరీపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ గారు చేస్తున్న పోరాటానికి మద్దతుగా ప్రజల నుండి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు.

**– బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరికలు**

కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులు అయి ప్రగతి సింగారం గ్రామం నుండి టిఆర్ఎస్ పార్టీకి చెందిన చిలుకల శ్రీను, మాదాపూర్ సతీష్, పిట్టల మహేందర్ సుమారు 20 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ లో చేరారు.వీరికి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ముఖ్య నాయకులు కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బాసని చంద్ర ప్రకాష్, పోలేపల్లి శ్రీనివాస్ రెడ్డి ,చక్రపాణి, రఘుపతి రెడ్డి ,అబ్బు ప్రకాశ్ రెడ్డి ,నిమ్మల రమేష్ ,కొమ్ముల భాస్కర్ , కొమ్ముల సదానందం ,జగన్ ,హింగే భాస్కర్ ,శానం కుమారస్వామి, ఆకుతోట సమ్మి రెడ్డి ,వైద్యుల ఆది రెడ్డి ,మోత్కూరు భాస్కర్, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యానాభివృద్ధికి దిశానిర్దేశం

## – ఉద్యాన అభివృద్ధి ప్రణాళిక–2035’ ఆవిష్కరణ

**వేద న్యూస్ డెస్క్:**

తెలంగాణ ఉద్యాన రంగ అభివృద్ధికి నూతన గమ్యం చూపించేందుకు రూపొందించిన లిలి‘తెలంగాణ రాష్ట్ర ఉద్యాన అభివృద్ధి ప్రణాళిక–2035’లిలిను ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. రాష్ట్ర ఉద్యాన వికాసానికి దీర్ఘకాలిక వ్యూహరచనగా నిలిచే ఈ ప్రణాళికను డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో అర్బు కార్యక్రమంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు, ఉద్యాన విశ్వవిద్యాలయం వీసీ డి. రాజిరెడ్డితో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు. ప్రణాళికలో భాగంగా రాబోయే ఐదు సంవత్సరాల్లో 1.32 లక్షల ఎకరాల్లో పండ్ల తోటలు, 2.45 లక్షల ఎకరాల్లో కూరగాయల పంటల విస్తీర్ణం పెంపు లక్ష్యంగా నిర్ణయించారు. ఇందుకు రూ. 921.40 కోట్లు సాగు పెట్టుబడిగా, రూ. 942.50 కోట్లు డ్రిప్ ఇరిగేషన్ కోసం కేటాయిస్తే ఒక్క రూపాయి పెట్టుబడికి నాలుగు రూపాయల లాభం పొందే అవకాశముందని ప్రణాళిక స్పష్టం చేసింది. ఉద్యాన విశ్వవిద్యాలయం రూపొందించిన ఆధునిక రకాలు, సాంకేతికతలను విస్తృతంగా అమలు చేస్తే ఏటా రూ. 1,341 కోట్ల అదనపు ఉత్పత్తి విలువ సాధ్యమని అంచనా వేసింది. రాష్ట్రంలో మిగులు ఉత్పత్తి ఉన్న పంటలు, లోటు ఉత్పత్తి ఉన్న పంటలను వేరు చేసి, విస్తీర్ణ పెంపు, ఉత్పాదకత సాధన, పంట యాజమాన్యం, మార్కెటింగ్ వంటి అంశాలను సమగ్రంగా చేర్చి ఈ వ్యూహాత్మక పుస్తకాన్ని సిద్ధం చేశారు. ఈ ప్రణాళిక పుస్తకాన్ని డాక్టర్ డి. రాజి రెడ్డి, డాక్టర్ ఎ. భగవాన్, డాక్టర్ జి.పి. సునందిని సంయుక్తంగా రూపొందించారు. రాష్ట్ర ఉద్యాన రంగానికి ఈ ప్రణాళిక కీలక మలుపు కానుందనే నమ్మకం ప్రభుత్వ వర్గాలు వ్యక్తం చేస్తున్నాయి

# అమెరికా ఆంక్షలపై సీఎం ఆందోళన

మెరుగుపరచడం ప్రపంచ ప్రమాణాలకు సవాలుగా ఉందని అన్నారు. జీఎస్డీపీ, తలసరి ఆదాయంలో తెలంగాణ అనూహ్య పురోగతి సాధించిందని, 2034 నాటికి 1 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను తీర్చిదిద్దాలని, 2047 నాటికి 3 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి సాధించాలనేది ప్రభుత్వ లక్ష్యంగా ఉందని తెలిపారు.

హైదరాబాద్‌లో గేమ్-ఛేంజర్ ప్రాజెక్టులు, ఫ్యూచర్ సిటీ, రీజినల్ రింగ్ రోడ్, రీజినల్ రింగ్ రైల్, మాన్యుఫాక్చర్ జోన్లు అభివృద్ధి జరుగుతున్నాయని, డ్రై పోర్ట్ ఏర్పాటు చేసి మచిలీపట్నం పోర్ట్ వరకు 12-లేన్ గ్రీన్ ఫీల్డ్ హైవే, రైల్ కనెక్టివిటీ ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. హైదరాబాద్%-%చైన్నై, హైదరాబాద్%-%బెంగళూరు బుల్లెట్ ట్రైన్ ప్రతిపాదనలు ఉన్నాయని, మూసీ పునరుజ్జీవన ప్రాజెక్ట్ తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు కొత్త మార్గాలను తెరవనున్నట్లు తెలిపారు. 30,000 ఎకరాల్లో అభివృద్ధి చేస్తున్న ఫ్యూచర్ సిటీలో అమెరికా పరిశ్రమల భాగస్వామ్యాన్ని, మద్దతును ఆహ్వానిస్తున్నారని అన్నారు. ఇప్పటికే ఫార్చ్యూన్ 500 కంపెనీల్లో 50 కంపెనీలు హైదరాబాద్లో ఉన్నాయని, మొత్తం 500 కంపెనీలు పెట్టుబడులకు ముందుకు రావాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. 'చైనా౦1' వ్యూహానికి తెలంగాణ అత్యుత్తమ ఎంపికగా ఉందని, భవిష్యత్తు ప్రణాళికలను ప్రభుత్వం అనుసరిస్తుందని చెప్పారు. హైదరాబాద్‌లో ఏఐ సిటీ మరియు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేసే ప్రణాళిక ఉందని, రాష్ట్రాన్ని దేశానికి స్కిల్ క్యాపిటల్‌గా తీర్చిదిద్దాలనే కార్యక్రమాలు చేపడుతున్నారని మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. పేరొందిన కంపెనీలు హైదరాబాద్లో గ్లోబల్ కెపాసిటీ సెంటర్స్ ఏర్పాటు చేశాయని, వీటిని గ్లోబల్ వాల్యూ సెంటర్లుగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నట్లు, అలాగే హైదరాబాద్ కంపెనీలు ప్రపంచ వ్యాప్తంగా కోవిడ్ వ్యాక్సిన్‌ల సరఫరాలో ప్రధాన పాత్ర పోషించాయని పేర్కొన్నారు. హడ్సన్ ఇనిస్టిట్యూట్ ప్రతినిధులు, వాల్ స్ట్రీట్ జర్నల్ కాలమిస్ట్ ప్రొఫెసర్ వాల్టర్ రస్సెల్ మీడ్, రేషనల్‌వేవ్ క్యాపిటల్ పార్టనర్స్ సీఈఓ మార్క్ రోసెన్‌బ్లాట్, క్రౌ హోల్డింగ్స్ చైర్మన్ హర్లాన్ క్రో, ఈగిల్ క్యాపిటల్ మేనేజ్‌మెంట్ వ్యవస్థాపకుడు రావెనెల్ కరీ, బిల్లింగ్స్లీ కంపెనీ భాగస్వామి హెన్రీ బిల్లింగ్స్లీ సహా మొత్తం 16 మంది అమెరికా ప్రతినిధులు సమావేశంలో పాల్గొన్నారు.

# జీవో 9పై హైకోర్టు జోక్యం

వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని సూచిస్తూ, తదుపరి విచారణను ఆరు వారాలకు వాయిదా వేసింది. ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేసిన రోజునే స్టే విధించడంతో గ్రామ పంచాయతీలు, మండల పరిషత్తులు, జడ్పీటీల తో పాటు కార్పొరేషన్ ఎన్నికల ప్రక్రియ కూడా నిలిచిపోయే అవకాశం స్పష్టమవుతోంది. బీసీ రిజర్వేషన్ల పెంపు సామాజిక న్యాయం దిశగా తీసుకున్న అడుగని ప్రభుత్వం స్పష్టం చేస్తోంది. బీసీ వర్గాలు ఎన్నేళ్లుగా ఎదురుచూస్తున్న న్యాయాన్ని ప్రభుత్వం అందించాలని ప్రయత్నిస్తోందని అధికార వర్గాలు వాదిస్తున్నా యి. అయితే ప్రతిపక్షాలు మాత్రం దీనిని పూర్తిగా రాజకీయ లాభాల కోసం తీసుకున్న నిర్ణయంగా ప్రచారం చేస్తున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహాల్లో ఉన్న పార్టీలకు ఈ స్టే అనుకోని విధంగా బ్రేక్ వేసింది. ఇప్పటికే జిల్లా స్థాయిలో అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ ప్రారంభమై ఉండగా, హైకోర్టు ఉత్తర్వులతో పరిస్థితి క్లిష్టంగా మారింది. బీసీ సంఘాలు, సమాజ ప్రతినిధులు కోర్టు తీర్పును జాగ్రత్తగా పరిశీలిస్తూ, తమ వాదనలు ప్రభుత్వానికి తెలియజేయాలని సిద్ధమవుతున్నారు. మరోవైపు ప్రభుత్వ వర్గాలు ఈ వ్యవహారంపై న్యాయపరమైన దృక్కోణంలో సమగ్రంగా స్పందించేందుకు సన్నాహాలు ప్రారంభించాయి.

రాష్ట్ర రాజకీయాల్లో బీసీ ఓటు బ్యాంక్ ఎప్పుడూ కీలక పాత్ర పోషించిన విషయాన్ని దృష్టిలో ఉంచుకుని, ఈ రిజర్వేషన్ వివాదం వచ్చే రోజుల్లో మరింత వేడెక్కే సూచనలు కనిపిస్తున్నాయి. రిజర్వేషన్ల అమలుపై తుది తీర్పు వచ్చే వరకు ఎన్నికల ప్రక్రియ నిలిచిపోయి, రాజకీయ నేతల పర్యటనలు, సమావేశాలు, బహిరంగ సభలు ఇప్పుడు కొత్త దిశగా మలుపు తిరిగే అవకాశముంది.

# బస్ ఛార్జీలు తగ్గించాలి

కండువాలు ధరించి నినాదాలు చేస్తూ బస్సులెక్కారు. "చార్జీలు తగ్గించాలి - ప్రజలకు ఊరట ఇవ్వాలి", "ఆర్టీసీని వ్యాపార సంస్థలా కాక, ప్రజాసేవా సంస్థలా నడపాలి" అంటూ నినాదాలతో రహదారులంతా మార్మోగింది. కార్యకర్తలతో కలిసి నేతలు సాధారణ ప్రయాణికుల్లా టికెట్లు తీసుకుని బస్సులో ప్రయాణం చేస్తూ ప్రజలతో మమేకమయ్యారు. ప్రయాణంలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలుసుకుంటూ, వారి సమస్యలను ప్రభుత్వానికి వినిపించేందుకు బీఆర్ఎస్ ఉద్యమించనున్నట్లు తెలిపారు. బస్సు ఛార్జీలు తగ్గించే వరకు ఈ పోరాటం ఆగదని, అవసరమైతే ఆర్టీసీ కార్యాలయాల ముట్టడికైనా వెనుకాడబోమని పార్టీ నేతలు హెచ్చరించారు. ప్రజల కోసం జరిపే ప్రతి ఉద్యమంలో బీఆర్ఎస్ ముందుంటుందని, ప్రభుత్వ ప్రజావ్యతిరేక నిర్ణయాలను నిలువరించే బాధ్యత తమదేనని తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంతో హైదరాబాద్ నగరంలో బీఆర్ఎస్ కార్యకర్తల జోరు కనిపించింది. ప్రజల మద్దతుతో ఈ పోరాటాన్ని మరింత ఉధృతం చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు పార్టీ నాయకత్వం ప్రకటించింది.

# సుప్రీంకు వెళ్లే యోచనలో రేవంత్ సర్కారు

- స్థానిక సంస్థల్లో బీసీలకు 42% రిజర్వేషన్లపై హైకోర్టు స్టే
- రిజర్వేషన్లు ఇచ్చి తీరతామని స్పష్టం చేసిన మంత్రి శ్రీహరి
- బీఆర్ఎస్, బీజేపీ కుమ్మక్కై అడ్డుకుంటున్నాయని ఆరోపణ
- బీసీలు నిరాశ చెందవద్దని మంత్రి భరోసా



డెస్క్ : స్థానిక సంస్థల ఎన్నికల్లో వెనుకబడిన తరగతులకు (బీసీలకు) 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్-9పై హైకోర్టు స్టే విధించడం తెలిసిందే. అయితే, ఈ విషయంలో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని, బీసీలకు ఇచ్చిన మాట ప్రకారం 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసి తీరతామని రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి స్పష్టం చేశారు. హైకోర్టు తీర్పుతో బీసీ వర్గాలు ఏమాత్రం నిరాశ చెందవద్దని, ప్రభుత్వం వారికి అండగా నిలుస్తుందని ఆయన భరోసా ఇచ్చారు. ఈ అంశంపై న్యాయపరంగా పోరాడేందుకు సిద్ధంగా ఉన్నామని తేల్చి చెప్పారు. గురువారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి శ్రీహరి మాట్లాడారు. స్థానిక సంస్థల్లో బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం పెంచాలనే సదుద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తమ ప్రభుత్వం ఈ చారిత్రక నిర్ణయం తీసుకుందని గుర్తుచేశారు. అయితే, ప్రతిపక్షాలు దీన్ని అడ్డుకునేందుకు కుట్రలు చేస్తున్నాయని ఆయన తీవ్రస్థాయిలో ఆరోపించారు. "ఈ కేసు వేసింది బీఆర్ఎస్ పార్టీనే. బీసీలకు న్యాయం జరగకుండా అడ్డుకోవాలనే దురుద్దేశంతో బీజేపీతో కలిసి బీఆర్ఎస్ ఈ కుట్రకు పాల్పడింది" అని ఆయన విమర్శించారు. ప్రభుత్వం తరఫున హైకోర్టులో బలమైన వాదనలు వినిపించినప్పటికీ, స్టే రావడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తదుపరి అనుసరించబోయే వ్యూహంపై మంత్రి శ్రీహరి స్పష్టతనిచ్చారు. హైకోర్టు జారీ చేసిన తీర్పు పూర్తి కాపీ చేతికి అందిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఉన్నతస్థాయిలో సమీక్ష నిర్వహిస్తామని తెలిపారు. న్యాయనిపుణులతో సంప్రదింపులు జరిపిన అనంతరం, హైకోర్టు తీర్పును సుప్రీం కోర్టులో సవాలు చేయాలా లేదా ఇతర న్యాయపరమైన చర్యలు చేపట్టాలా అనే విషయంపై తుది నిర్ణయం తీసుకుంటామని వివరించారు. బీసీల సామాజిక న్యాయం కోసం ఎంతవరకైనా పోరాడతామని, ఈ రిజర్వేషన్ల అమలు తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు.

మరోవైపు, జీవో-9పై హైకోర్టు స్టే విధించడం రాష్ట్రవ్యాప్తంగా బీసీ సంఘాల్లో ఆందోళనను రేకెత్తించింది. ఈ పరిణామం స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ ఆలస్యం కావడానికి కారణమవుతుందేమోననే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం దీనిని సామాజిక న్యాయానికి సంబంధించిన అంశంగా భావిస్తుండగా, ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీలు మాత్రం ప్రభుత్వ నిర్ణయాన్ని మొదటి నుంచి విమర్శిస్తున్నాయి. ఈ నేపథ్యంలో, ప్రభుత్వం తీసుకోబోయే తదుపరి అడుగుపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

## గ్రూప్-1 సమస్యపై

# కవిత దూకుడు

డెస్క్: హైదరాబాద్:



రాష్ట్రంలో గ్రూప్-1 నియామకాల్లో జరిగిన అవకతవకలను బహిర్గతం చేస్తూ, ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలకు వ్యతిరేకంగా ఉద్యమానికి శ్రీకారం చుట్టిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, ఇక మౌనంగా ఉండబోమని స్పష్టం చేశారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో గ్రూప్-1 అంశంపై నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశం అనంతరం ఆమె పలు కీలక వ్యాఖ్యలు చేశారు. విద్యార్థుల ఆశలు నిండా నిండా ఉన్న ఈ పరీక్షను ప్రభుత్వం నిర్లక్ష్యంగా తీసుకువెళ్లిందని ఆమె ఆరోపించారు. "రాష్ట్రంలో అత్యంత ప్రతిష్ఠాత్మకమైన గ్రూప్-1 నియామకాలు ప్రారంభం నుంచి ముగింపు దశ వరకు తప్పులతో నిండి ఉన్నాయి. పరీక్షల నిర్వహణలో పారదర్శకత లేదు. అభ్యర్థులు ఎదురుచూస్తున్న సమాధానాలు ప్రభుత్వం వద్ద లేవు" అని కవిత విమర్శించారు. ఈ నెల 15న హైకోర్టు డివిజన్ బెంచ్ తీర్పు ఇవ్వబోతోందని గుర్తుచేస్తూ, ఆ తేదీ వరకు నిరసన కార్యక్రమాలు ఆపకుండా కొనసాగిస్తామని ఆమె తెలిపారు. "విద్యార్థి అమరవీరుల సాక్షిగా మా పోరాటం ప్రారంభమైంది. ఇక వెనక్కి తగ్గే ప్రసక్తే లేదు" అని ఆమె హితవు పలికారు. ప్రస్తుతం కొనసాగుతున్న నియామక ప్రక్రియను రద్దు చేసి, కొత్తగా పరీక్ష నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోషల్ మీడియా నుండి గవర్నర్ కార్యాలయం వరకు అన్ని వేదికల్లో ఒత్తిడి తీసుకురావడమే తమ లక్ష్యమని ఆమె వివరించారు. రౌండ్ టేబుల్ సమావేశంలో ఆమోదించిన తీర్మానాన్ని గవర్నర్, ముఖ్యమంత్రికి ప్రత్యక్షంగా అందజేస్తామని తెలిపారు. "తెలంగాణ విద్యార్థులపై అన్యాయానికి జాగృతి సంస్థ నిశ్శబ్దంగా ఉండదు. ప్రతి అభ్యర్థి వెనుక మేముంటాం. పోరాటం న్యాయంగా సాగుతుంది కానీ ఆగదు" అని కవిత స్పష్టం చేశారు.

# హ్యామ్ రోడ్ల నిర్మాణంపై కీలక సమీక్ష

## - త్వరితగతిన పనులు ప్రారంభించాలన్న ఆదేశాలు



డెస్క్ :డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో రోడ్లు, భవనాల శాఖ మంత్రి కొమటి రెడ్డి వెంకట్ రెడ్డి గారితో కలిసి హ్యామ్ విధానంలో రోడ్ల నిర్మాణానికి సంబంధించిన సమీక్షా సమావేశం ఘనంగా నిర్వహించబడింది. రాష్ట్రవ్యాప్తంగా రోడ్ల అభివృద్ధిని వేగవంతం చేయడానికి ఈ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. సమావేశంలో మాట్లాడిన అధికారులు, మంత్రివర్యులు హ్యామ్ రోడ్ల నిర్మాణ పనులను దశలవారీగా, సమయపాలనతో వేగంగా ప్రారంభించాలనే ఆదేశాలు జారీ చేశారు. ప్రాజెక్టుల ప్రణాళిక నుండి అమలు వరకు పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వాలని, ప్రజలకు నేరుగా ఉపయోగకరంగా ఉండే మార్గాలను గుర్తించి ముందుగా పనులు ప్రారంభించాలని సూచించారు. అలాగే ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి సమగ్రమైన ప్రాతినిధ్యం కల్పిస్తూ రోడ్ల ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు స్పష్టం చేశారు. అభివృద్ధి ఒక్క ప్రాంతానికే పరిమితమవకుండా సమతౌల్యంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హ్యామ్ రోడ్ల నిర్మాణ క్రమంలో ట్రాఫిక్ సర్వే నివేదికలను పరిగణనలోకి తీసుకోవడం అత్యంత కీలకమని సమావేశంలో పేర్కొన్నారు. ప్రజల రాకపోకలకు అత్యవసరంగా అవసరమైన మార్గాలకు ప్రాధాన్యం ఇవ్వాలని, తద్వారా రోడ్ల నిర్మాణం కేవలం అభివృద్ధి కార్యక్రమం కాక ప్రజావసర సేవగా నిలవాలని నొక్కిచెప్పారు. అధికారులందరూ సమన్వయంతో పని చేసి, నాణ్యతతో కూడిన రోడ్ల నిర్మాణానికి కట్టుబడి ఉండాలని మంత్రివర్యులు సూచించిన సందర్భంగా, సమావేశం నిర్మాణాత్మక చర్చలతో కొనసాగింది.

# తెలంగాణ రైతులకు ఉపశమనం

## - మొక్కజొన్న కొనుగోలు బాధ్యత రాష్ట్ర ప్రభుత్వమే

డెస్క్ :తెలంగాణ రైతులకు ఊరట కలిగించే నిర్ణయం వెలువడింది. రాష్ట్ర వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటించిన ప్రకారం, మొక్కజొన్న పంటను మద్దతు ధరకు రాష్ట్ర ప్రభుత్వమే నేరుగా కొనుగోలు చేయడానికి సిద్ధంగా ఉంది. ఈ నిర్ణయం గురువారం సీఎం రేవంత్ రెడ్డితో జరిగిన సుదీర్ఘ చర్చల తరువాత తీసుకున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం మొక్కజొన్నకు మద్దతు ధరను ప్రకటించినప్పటికీ, కొనుగోలు ప్రక్రియలో పాల్గొనే ఆసక్తి చూపలేదని మంత్రి అన్నారు. దీంతో రైతులు నష్టపోకుండా ఉండేందుకు మార్క్‌ఫెడ్ ద్వారా పంట సేకరణ బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుందని స్పష్టం చేశారు. గతేడాది కూడా ఇలాంటి పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వమే 535 కోట్ల రూపాయలు వెచ్చించి రైతుల నుండి పంటను మద్దతు ధరకు కొనుగోలు చేసిందని గుర్తుచేశారు.

రాష్ట్రవ్యాప్తంగా 6,24,544 ఎకరాల్లో మొక్కజొన్న సాగు జరిగినట్లు మంత్రి వివరించారు. సగటున ఎకరాకు 18.50 క్వింట్ల దిగుబడితో మొత్తం 11.56 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి అంచనా వేయబడింది. ఈ పంటకాలంలో 8.66 లక్షల మెట్రిక్ టన్నుల పంటను ప్రభుత్వ కొనుగోలు సంస్థల ద్వారా సేకరించాలనే ప్రణాళిక రూపొందించినట్లు వెల్లడించారు. సెప్టెంబర్ మూడవ వారంనుంచి మార్కెట్లో మొక్కజొన్న అధిక పరిమాణంలోకి రావడంతో ధరలు పడిపోయాయని తెలిపారు. ప్రస్తుతం మార్కెట్‌లో క్వింట్లకు రూ.1,959 మాత్రమే లభిస్తోంది. ఇది కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర అయిన రూ.2,400 కన్నా రూ.441 తక్కువ. దీంతో రైతులు ఆర్థిక నష్టంతో సతమతమవుతున్నారని మంత్రి పేర్కొన్నారు. మొత్తం 8.66 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న సేకరణకు సుమారు రూ.2,400 కోట్ల వ్యయం అవుతుందని, అయినప్పటికీ రైతులు నష్టపోవకుండా ప్రతి క్వింట్‌కు పూర్తి మద్దతు ధర చెల్లించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. రైతులు తమ పండించిన పంటను సమీపంలోని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, అక్కడే మద్దతు ధర ఆధారంగా చెల్లింపులు జరుగుతాయని వ్యవసాయ శాఖ సూచించింది. ఈ నిర్ణయంతో రాష్ట్రంలోని వేలాదిమంది మొక్కజొన్న రైతులకు ఆర్థిక ఊరట లభించనుంది.

వేద న్యూస్

శుక్రవారం అక్టోబర్ 10, 2025

# సంపాదకీయం

## వ్యసనపు బాటిల్ మూసుకుపోవాలి


– ధగ్గు మందు నిషేధం సమాజానికి ఇచ్చిన హెచ్చరిక

దేశం అభివృద్ధి వైపు నడుస్తున్నప్పటికీ మన చుట్టూ ఒక్కొక్కరు మెల్లగా తేడాగా మారిపోతున్నా అది బహుశా అందరికి కనిపించట్లేదు. పిల్లల గుండెల్లో కలడి ఎదిగే ఆశలు, తల్లిదండ్రుల నిమ్మతనం, కుటుంబపు ఆహ్లాదయిఈ అన్ని విషయాలకు మధ్య ఓ చిన్న బాటిల్ ఒకింతమే తుపాకీలా మారి ఉనికిని తొలగిస్తోంది. మొదట వైద్యుల సూచనతో తీసుకునే కొన్నిరెప్పల మందులు, మరికొన్నారోజుల్లో అలవాటుగా మారి, ఆ తరువాత దారుణమైన మత్తు బంధాలలోకి తడిపేస్తున్నాయి. అది కోడైన్ వంటి సాధారణంగా "ధగ్గు తగ్గించే" పనికే ఇచ్చే పదార్థాల వల్ల జరుగుతుందిబీ కానీ అదే పదార్థం తెలివితేట మనసుల్లో నాశనం చేస్తూ, జీవితాన్ని చిన్నచిన్న పథాల నుంచి పతనానికి తీసుకెళ్తుంది. ఒకప్పుడు సానుకూలంగా, అవసరానికి వార్పడిన ఈ ఔషధాలు ఇప్పుడు నల్లబజార్‌కు, ఫ్రెండ్స్ మద్య గోష్టిగా పిచ్చెక్కే వస్తువులుగా మార్తాయి. బట్టల్లో దాగించే గ్లాస్ బాటిళ్లు, పక్కా చుట్టుపక్కల పంచుకునే చప్పట్లు, ఒక స్మాల్ డోస్‌లోనే మొదలయ్యే మితిమీరని అనుసరణుఇవన్నీ సామాన్య సంస్కృతిలో బయటకు రాని ప్రమాదకరం. మొదట "ఒకసారి ట్రై చేస్తాను" అన్నా పదివారాల తర్వాత అది రోజువారీ అవసరంగా మారిపోతోంది. విద్యార్థి పరీక్షల ఒత్తిడితో, ఉద్యోగి పనలో ఒత్తిడితో, కుటుంబ సమస్యల ???గా ఎంతోమంది ఈ దారిని ఎంచుకొంటున్నారు. పరిస్థితి ఇంత వరకే ఉండకూడదు. ఒక వ్యక్తి జీవితమే నశించకూడదు, ఆ సభ్యుడి చుట్టూ ఉన్న వారి జీవితాభిలాషలు, వారి ఆర్థిక జీవితం, వారి సామాజిక గౌరవం కూడా దెబ్బతింటాయి. ఒక్కరి బాధ ఒక్కరిని మించకండిఆ బాధ అనేక జీవితాలను స్పర్శిస్తుంది.

ప్రభుత్వం తీసుకున్న నిషేధ నిర్ణయం ఆవశ్యకమైనది. అది ఒక బాటిలోనున్న ప్రమాదాన్ని గుర్తించి ఆ బాటిల్‌పై తాళం వేయడమే కాదుబీ మన ఆజ్ఞను, మన బాధ్యతను పునరీకరించడానికి యొక్క సంకేతమూ. కానీ నిషేధం తాను మాత్రమే పరిష్కారం కాదు. నిషేధం అంటే ఒక కలుపు బండిల్ కట్టి ఆపేస్తే సమస్య ముగియిపోయిందని భావించడం పెద్ద ఉల్లాసం. వ్యసనం అదే భవిష్యత్తుకే దారితీస్తుంది ఎందుకంటే బాటిల్ మాత్రమే కాదు, దాన్ని తీసుకోవాలనే ఆలోచన వెనక ఉన్న మరింత లోతైన కారణాలు ఉన్నవి ం ఒత్తిడి, నిర్జీవకరమైన స్వభావాలు, కుటుంబ మద్దతు లేకపోవడం, ఉపాధ్యాయుల, మిత్రుల అచింతన. ఆ కారణాలను పరిష్కరించకపోతే బారి మారదు. సమాజం ఈ వ్యధను గౌరవంగా స్వీకరించాల్సిన అవసరం ఉంది. పాఠశాలల్లో చిన్న వయస్సు నుంచి అవగాహనా కార్యక్రమాలు చేయాలిబీ విద్యార్థులకు మాత్రమే కాదు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు కూడా వ్యసన గుర్తింపులో శిక్షణ అవసరం. వైద్య వ్యవస్థ, ఫార్మసీల చెలామణీ విధానాలు కఠినంగా అమలు చేయాలిబీ రెసిపీలు, ఆన్‌లైన్ అమ్మకాలుఇఈ మాధ్యమాలన్నింటిని కఠిన ప్రమాణాలతో పర్యవేక్షించాలి. కొంతమంది అందరూ సహజంగా చెప్పే వాదను"పేదలకి మందులు ఎలా అందిస్తాం?"ఁసరిగా ఉంది, కానీ సురక్షిత ప్రత్యామ్నాయాలు అందుబాటులో ఉంచుతూ నియంత్రణ చేయడం యొక్క మార్గమే దీని తటస్థ సమాధానం. ఆరోగ్యసేవలు, టెలిమెడిసిన్, తక్కువ ప్రమాదకరమైన క్యాచులుఇలాంటి ప్రత్యామ్నాయాలను ప్రజలకు చేరవేయాలి కాగా, నల్లబజార్ ఆపడానికి ఆచరణాత్మక చర్యలు తీసుకోవాలి. మమ్మల్ని వంటివి మార్కెట్‌లలో బినామీ పేర్ల తళు కుబలం, షెల్ఫ్‌లపై రెసిపీ లేకుండా అమ్మకయిఇవి అన్ని శాస్త్రీయమైన దృష్ట్యా హతప్రయత్నాలు. అందువల్ల నియంత్రణలు అమల్లో పెట్టినప్పుడు ఇన్స్పెక్షన్‌లు, పబ్లిక్–ఫార్మసీ పరిశీలనలు, ఆన్‌లైన్ ప్లాట్‌ఫారముల పర్యవేక్షణ తప్పనిసరి. అదే సమయంలో యవరాజ్యాల విలువైన శక్తిని వినియోగించి, క్రీడలు, ఆర్ట్స్, కమ్యూనిటీ కార్యక్రమాల ద్వారా యువతను బాగుచేయడం కూడా అవసరం. ఒక యువకుడు తన ఉత్కంఠను, అతని మనస్కలహాన్నినే ఔషధాల్లో కదిలించుకోవడం కాకుండా, కొత్త మార్గాల్లో తన శక్తిని చూపించగలగాలి. కుటుంబ పాత్ర ముఖ్యం. తల్లిదండ్రుల మదిలో ఉండే ఓచి, విన్నపం, మద్దతుఅవి ఒక తప్పొప్పు నుండి బయటకు రాకుచేస్తాయి. యవతను విమర్శించకుండానే, ఆమెకు అసలైన సమస్యల గురించి మాట్లాడే సాధనాన్ని ఇస్తే, అలాంటి ఒక సంభాషణ చాల సంకల్పపరచగలదు. సమాజం అచింతనగా, వెనక వెళ్లి మనసుల్ని ఆవేదించేలా కాకుండా, సహాయార్థకంగా ఉండాలి. ఇకపై ఎంత నిషేధలు వచ్చినా, నిజమైన విజయం మన సంప్రదాయాల్లో, మన హృదయాల్లో మార్పు రావడంతోనే సాధ్యమవుతుంది. బాటిల్లు మూతపెట్టడం ఒక ప్రారంభంబీ కానీ మనసులు తెరవడం, ఆశలు ప్రమాదమండలాలైన మందుల బదులు సేవలపై పెట్టడం, యువతకు కొత్త అవకాసాలు ఇవ్వడం, తల్లిదండ్రులకు మరియు ఉపాధ్యాయులకు అవసరమైన సమాచారం అందించడయిఇవి అన్ని కలిసినే దీర్ఘకాలిక విజయానికి దారి చూపుతాయి. ఒక చిన్న బాటిల్ వల్ల కోల్పోయే జీవితం ఒక్కటి కాదుబీ అది ఎన్నో కలల్ని, కుటుంబ బంధాలను, సమాజ శక్తిని పక్కన పెట్టేస్తుంది. అందుకే, బాటిల్‌పై ఉన్న నియంత్రణతో పాటు, ప్రతి ఒక్కరి హృదయంలోని బాధ్యత కూడా తేలికపెట్టాలి. మనం ఈ పిలుపును గట్టిగా గ్రహించి, చర్యలకు మారితేనే తరం ముఖంగా మారుతుంది.

# వ్యవసాయ పునరుజ్జీవనానికి శ్రీకారం

- రైతును గౌరవించే దిశగా సీఎం చంద్రబాబు సమీక్ష"
- ఖరీఫ్, రబీ ప్రణాళికలపై జిల్లావారీ కార్యాచరణ సిద్ధం
- పీఎం ధన్ ధాన్య కృషి యోజన ద్వారా నేరుగా రైతు ఖాతాల్లో లాభం
- ధాన్యం కొనుగోళ్లలో మధ్యవర్తుల జోక్యానికి తెరదించాలని సీఎం ఆదేశం
- వ్యవసాయ పెంపు కోసం అనుబంధ రంగాల సమగ్ర అభివృద్ధి ప్రణాళిక
- పంట పండించడం రైతు బాధ్యత
- విక్రయం ప్రభుత్వ బాధ్యత" అనే స్పష్టమైన సంకేతం



డెస్క్ : అమరావతి : ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ రంగాన్ని మళ్లీ గౌరవస్థానంలో నిలబెట్టే దిశగా ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. ఈ క్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేడు సచివాలయంలో వ్యవసాయం మరియు వ్యవసాయ అనుబంధ శాఖలపై విశదమైన సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర పంట వ్యవస్థలో నిలకడ రాలేదనే వాస్తవాన్ని గుర్తుచేసుకుంటూ, రైతు పంట పండించడం వరకే బాధ్యత తీసుకునే కాలం ముగిసిందని, ఇక నుంచి పంట అమ్మకం మరియు రైతు చేతికి న్యాయమైన ధర అందే వరకు ప్రభుత్వ బాధ్యత కొనసాగాలని ఆయన స్పష్టం చేశారు. వ్యవసాయాన్ని కేవలం సబ్సిడీలు ఇచ్చే రంగంగా కాకుండా, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను నిలబెట్టే కేంద్ర బిందువుగా గుర్తించాల్సిన సమయం వచ్చిందని సమావేశంలో కీలక వ్యాఖ్యలు వినిపించాయి.

ఖరీఫ్ సాగు ప్రగతిపై వివరాలు సమీక్షించగా, ఎరువులు, విత్తనాలు, సాగునీటి అందుబాటులో ఎక్కడా అంతరాయం రాకూడదని సీఎం స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. పంట పొలంలో మొలకెత్తిన గింజ రైతు గుండెల్లో ఆశగా మొలకెత్తి, కోత సమయంలో ఆ గింజ మార్కెట్ గేటు ముందు తక్కువ ధరకు తూలిపోవడం వంటి పరిస్థితులు మళ్లీ రాకూడదని ఆయన స్పష్టం చేశారు. గతంలో రైతులు కొనుగోలు కేంద్రాల వద్ద కిలోల కొద్దీ పంటలతో కూర్చుని, తమ గింజ విలువ మీద చర్చించే స్థితి నుంచి బయటపడే దిశగా ప్రభుత్వ యంత్రాంగం కదలాలని ఆదేశించారు. రైతు ఇంటి నుండి కొనుగోలు కేంద్రం దూరంగా కాకుండా, కొనుగోలు వ్యవస్థ రైతు గడపకు చేరేలా వ్యవస్థలు రూపొందించాలనే స్పష్టమైన సంకేతాన్ని ఈ సమీక్ష సమావేశం ఇచ్చినట్లు అధికారులు చేశారు. ఈ నెల 11న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించనున్న పీఎం ధన్ ధాన్య కృషి యోజనను రాష్ట్ర రైతులకు ప్రత్యక్ష ప్రయోజనం చేకూర్చే విధంగా అమలు చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. ఈ పథకం కేవలం ప్రారంభోత్సవ వేడుకలకే పరిమితం కాకుండా, రైతు ఖాతాలో నేరుగా లాభం చేరేలా డిజిటల్ లింకులు, బ్యాంక్ సమన్వయం మరియు మార్కెట్ పారదర్శకత కలిసివచ్చే విధంగా మానిటరింగ్ వ్యవస్థలు ఏర్పాటు చేయాలని సమావేశంలో సూచనలు వెలువడ్డాయి. రైతు పండించిన ప్రతి గింజ కొనుగోలు ప్రక్రియలో నమోదు కావాలి, ఒక్క కిలో కూడా మధ్యవర్తుల ఆధీనంలోకి వెళ్లకుండా ప్రభుత్వ కొనుగోలు వ్యవస్థ పూర్తిస్థాయిలో చురుకుగా ఉండాలని స్పష్టమైన సూచనలు జారీ అయ్యాయి.

వ్యవసాయ రంగంతో పాటు పాడి పరిశ్రమ, మత్స్యకార రంగం, తేనెపట్టెల పెంపకం, ఆహార ప్రాసెసింగ్ యూనిట్ల ప్రోత్సాహంపై కూడా సమావేశంలో చర్చ సాగింది. రాష్ట్ర వ్యవసాయ విలువను పెంచే మార్గం ఒకే పంటపై ఆధారపడకుండా, అనుబంధ రంగాలతో కలిసి గ్రామీణ ఆదాయం బలపడేలా చేయడమేనని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. గ్రామ రైతు బజార్లు, స్థానిక కొనుగోలు కేంద్రాలు బలోపేతం కాకపోతే చిన్న రైతులు మార్కెట్ గడప దాటి నగర మార్కెట్లకు వెళ్లలేరని, అందువల్ల జిల్లా కేంద్రాలనే కాకుండా మండల స్థాయిలోనూ చురుకైన కొనుగోలు యంత్రాంగం ఉండాలని ప్రభుత్వం దిశానిర్దేశం చేసింది.

సచివాలయంలో జరిగిన ఈ సమీక్షలో రైతుల వాస్తవ పరిస్థితులపై అధికారులకు బలమైన అవగాహన కల్పించాలనే ఉద్దేశ్యంతో పలు ప్రాంతాల రైతుల అభిప్రాయాలను కూడా ప్రస్తావించినట్లు సమాచారం. బ్యాంకు నుండి రుణం ఆలస్యమైతే రైతు విత్తనం కాదు అప్పు పెరుగుతుందని, పంట కొనుగోలు కేంద్రాల్లో ప్రకటనలు కాక, కార్యాచరణ పటిష్ఠంగా ఉండాలని ఆ అభిప్రాయాలు సూచించాయి. రైతు చనిపోతే గణాంకాలలో పేరు కనిపిస్తుంది, కానీ బతికి పంట అమ్మేందుకు వచ్చినప్పుడు వ్యవస్థ అతన్ని గుర్తించకపోతే ఆ పరిపాలనకు అర్థం ఉండదనే భావజాలం సమావేశంలో ప్రతిధ్వనించింది. రాష్ట్రాన్ని వ్యవసాయ పునరుజ్జీవన దిశగా మలచాలనే సంకల్పంతో వ్యవసాయ రంగ విలువని మళ్లీ ముందుకు తీసుకురావాలనే పథకరచన ప్రారంభమైంది. వ్యవసాయాన్ని గౌరవించే దృష్టికోణం ప్రభుత్వం నుండి అధికారులకు, అధికారుల నుండి గ్రామస్థాయికి చేరితేనే రైతు జీవితం మారుతుందని ఈ సమీక్ష ద్వారా వెలువడిన సందేశం స్పష్టంగా కనిపిస్తోంది. ఆంధ్రప్రదేశ్‌కు అన్నం పండించిన చేయి ఎప్పుడూ నిలువునా గౌరవించబడాలని, రైతు కోసం తీసుకునే ప్రతి నిర్ణయం కేవలం పథకాల పత్రికల్లో కాకుండా, పంట పొలాల్లో ఫలితంగా కనిపించాలనే సంకల్పం ఈ సమావేశం ద్వారా బయటపడింది.

# షగిరిరావు కుటుంబ బాధ్యత నాదే: మంత్రి లోకేశ్

డెస్క్, అమరావతి : టీడీపీ కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటామని, మనమంతా ఒకే కుటుంబమని ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. ఎన్నికల సమయంలో వైసీపీ నేతల దాడికి గురై, ఇటీవల గుండెపోటుతో మరణించిన పల్నాడు జిల్లాకు చెందిన టీడీపీ కార్యకర్త నంబూరి శేషగిరిరావు కుటుంబానికి ఆయన పూర్తి భరోసా ఇచ్చారు. ఆ కుటుంబ బాధ్యతను తాను వ్యక్తిగతంగా తీసుకుంటున్నట్లు ప్రకటించారు. గురువారం ఉండవల్లిలోని తన నివాసంలో శేషగిరిరావు భార్య కృష్ణవేణి, వారి కుమారుడు, కుమార్తెతో లోకేశ్ మాట్లాడారు. వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకుని, ధైర్యం చెప్పారు. తామంతా అండగా ఉంటామని, అధైర్యపడవద్దని సూచించారు.

2024 సార్వత్రిక ఎన్నికల సమయంలో మాచర్ల నియోజకవర్గంలోని పాల్వాయిగేట్ పోలింగ్ కేంద్రంలో అప్పటి వైసీపీ అభ్యర్థి పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఈవీఎంను ధ్వంసం చేయడానికి ప్రయత్నించారు. ఆ సమయంలో పోలింగ్ ఏజెంట్‌గా ఉన్న శేషగిరిరావు ఆయనను వీరోచితంగా అడ్డుకున్నారు. ఈ క్రమంలో వైసీపీ కార్యకర్తల దాడిలో ఆయన గాయపడ్డారు. కాగా, రెండు నెలల క్రితం ఆయన గుండెపోటుతో కన్నుమూశారు. మంత్రి లోకేశ్ మాట్లాడుతూ... "కష్టకాలంలో పార్టీకి అండగా నిలిచిన శేషగిరిరావు పోరాటం మా అందరికీ స్ఫూర్తిదాయకం. కార్యకర్తలకు ఎలాంటి కష్టం వచ్చినా ఆదుకుంటాం. శేషగిరిరావు కుటుంబానికి ధైర్యం చెప్పడమే కాదు, వారి బాధ్యతను నేను వ్యక్తిగతంగా తీసుకుంటున్నాను" అని ఆయన స్పష్టం చేశారు.



# 'ఫోర్బ్స్ టాప్ 10లో ఏకైక మహిళ: సావిత్రి జిందాల్"



డెస్క్ : భారత్‌లో అత్యంత సంపన్న మహిళగా మరోసారి ఓపీ జిందాల్ గ్రూపు ఓనర్ సావిత్రి జిందాల్ నిలిచారు. భారత్‌లోని 100 మంది సంపన్నుల జాబితాను ఫోర్బ్స్ తాజాగా విడుదల చేసింది. ఈ జాబితాలో దేశంలోనే అత్యంత సంపన్న మహిళగా సావిత్రి జిందాల్ నిలిచారు. అంతేకాదు, టాప్ 10 భారత బిలియనీర్లలో ఉన్న ఏకైక మహిళ ఆమే కావడం విశేషం. ఫోర్బ్స్ విడుదల చేసిన జాబితాలో ముకేశ్ అంబానీ 105 బిలియన్ డాలర్లతో ఫస్ట్ ప్లేస్‌ను సొంతం చేసుకోగా, 92 బిలియన్ డాలర్లతో గౌతమ్ అదానీ రెండో స్థానంలో నిలిచారు. ఆ తర్వాత సావిత్రి జిందాల్ 40 బిలియన్ డాలర్లతో మూడోస్థానాన్ని కైవసం చేసుకున్నారు. గతేడాదితో పోలిస్తే ఆమె సంపద 3.5 బిలియన్ డాలర్లు తగ్గింది. అయినప్పటికీ భారత్‌లోనే అత్యంత సంపన్న మహిళగా సావిత్రి జిందాల్ కొనసాగుతున్నారు. భారతదేశంలోని అత్యంత సంపన్న మహిళల జాబితాలో సావిత్రి జిందాల్ పేరు అగ్రస్థానంలో కొనసాగుతున్నారు. సావిత్రి జిందాల్.. ఓపీ జిందాల్ గ్రూపు ఓనర్‌గా ఉన్నారు. జిందాల్ గ్రూప్ భారీ వ్యాపారాన్ని ఆమె నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం ఆమె హర్యానాలో ఎమ్మెల్యేగానూ కొనసాగుతున్నారు. స్టీల్, పవర్, సిమెట్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రంగాల్లో జిందాల్ గ్రూపు వ్యాపారాలున్నాయి. ఆ గ్రూపునకు సావిత్రి చైర్మెన్‌గా కొనసాగుతున్నారు. ఆమె భర్త ఓం ప్రకాశ్ జిందాల్ ఆ కంపెనీ స్థాపించారు. 2005లో జరిగిన హెలికాప్టర్ ప్రమాదంలో ఓపీ జిందాల్ ప్రాణాలు కోల్పోయారు. ఆయన మృతి తర్వాత వ్యాపారాన్ని నాలుగురు కుమారులకు విభజించారు. ముంబైలో ఉండే ఆమె కుమారుడు సజ్జన్ జిందాల్ .. జేఎస్‌డబ్ల్యూ స్టీల్, జేఎస్‌డబ్ల్యూ సిమెంట్, జేఎస్‌డబ్ల్యూ పెయింట్స్, జేఎస్‌డబ్ల్యూ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వ్యాపారం చేస్తున్నాడు. ఎంజీ మోటారు ఇండియా ఎలక్ట్రిక్ వాహనాల కంపెనీలో 35 శాతం వాటా తీసుకున్నారు. ఢిల్లీలో నివసించే నవీన్ జిందాల్.. జిందాల్ స్టీల్, పవర్ చూసుకుంటున్నారు.

Edited, Printed, Published and Owned by Lingabatthini Krishna Printed at Bhavani Enterprises, H.No 16-6-198/B, Perukawada, Warangal, 506002, Telangana State. Published at H.No. 17-3-180, Near Rama Swamy Temple, Warangal Dist, 506002 Telangana State. Editor : Lingabatthini Krishna, Phone : 9701923260. e-Mail : vedhanews22@gmail.com. RNI No : TELTEL/2022/83073